అర్హుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



పిట్టల వేమవరంలో వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: సచివాలయ, వలంటీర్ల వ్యవస్థల ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తోందని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు. మండలంలోని పిట్టలవేమవరం, పెరవలి, ఖండవల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పిట్టల వేమవరంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.21లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. రూ.70 లక్షల వ్యయంతో జల్‌జీవన్ మిషన్ కింద నిర్మించే వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే పెరవలిలో అసంపూర్తిగా ఉన్న డ్వాక్రా, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ భవనాల నిర్మాణాలను రూ.రూ.8 లక్షల వ్యయంతో పూర్తిచేశారు. ఈ మూడు భవనాలను ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రారంభించారు. డ్వాక్రా మహిళల సమావేశంలో మట్లాడారు. పెరవలిలో ఆయనను సత్కరించారు. అనంతరం ఖండవల్లి గ్రామంలో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకూ రూ.1.51 కోట్ల వ్యయంతో పిట్టల వేమవరంలో రోడ్లు, డ్రైన్‌లు, నూతన భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎక్కువగా డ్వాక్రా మహిళలే లబ్ధి పొందారన్నారు. కార్యక్రమాల్లో వీరమళ్ళ సత్యనారాయణ, దొడ్డిగర్ల స్వాతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కొలాబత్తుల సుజాత, కొత్తపల్లి సుప్రియ, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పసలపూడి భద్రయ్య, ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీరమళ్ళ దుర్గ, పిట్టల వేమవరం, పెరవలి సర్పంచులు మండా హైమావతి, గంగోలు సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరశురామ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెరవలి: మండలంలోని అన్నవరప్పాడులోని పరశురాముడి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలు మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా జరిగాయి. శనివారం నాటి కార్యక్రమానికి నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెండుచోట్ల మాత్రమే పరుశరాముడి ఆలయాలు ఉన్నాయన్నారు. వాటిలో ఒకటి కోల్‌కత్తాలో కాగా రెండవది అన్నవరప్పాడులో ఉండడం విశేషమన్నారు. ఎమ్మెల్యేకు ఆలయం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ పంత బాల సుందరి, సొసైటీ అధ్యక్షుడు పంత నాగేశ్వరరావు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆలయ ధర్మకర్త రంగినీడి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



కొవ్వూరు సుందర గోవిందుడి గుడిలో హోమం

వాసవి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

తాళ్లపూడి: స్థానిక బస్టాండ్ సెంటర్లోని శ్రీ నగరేశ్వరి సహిత వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్తలైన బయ్యన వంశీకులు విశేష పూజలు నిర్వహిరచారు. అర్చకుడు జంధ్యాల గంగాధర శాస్త్రి ఆధ్వర్యంలో 108 కలశాలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో సింహాద్రి జనార్ధన రావు, గోకవరపు సూరిబాబు, కంకిపాటి సాయి, ఆర్యవైశ్య యువత, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సుందర గోవిందుడి బ్రహోత్సవాలు ప్రారంభం

కొవ్వూరు: స్థానిక గోష్పాద క్షేత్రంలో కొలువైన సుందర గోవిందుడి ఆలయంలో ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఉదయం పారుపూడి సుబ్రహ్మణం దంపతులు చేతుల మీదుగా గోశాల ప్రదక్షిణం, గోపూజ, గణపతి పూజ, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటలకు అష్టద్వ్య సహిత లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, శ్రీలక్ష్మి నరసింహ సహిత మహాసుదర్శన యాగం నిర్వహించారు.రాత్రికి దర్బారు సేవ నిర్వహించాక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ నెల 12 వరకూ మూడు రోజుల పాటు బ్రహోత్సవాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పాలకోడేటి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో కలశాలతో జలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

కొవ్వూరు: కాంట్రాక్ట్ ఉద్యోగుల రెండు దశాబ్దాల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని ఏపీ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం తమ సర్వీసులను క్రమబద్ధం చేయడం పై ఉద్యోగులుగా సంతోషం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి కొవ్వూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి వారు క్షీరాభిషేకం చేశారు. హోం మంత్రి తానేటి వనితతో కలిసి మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆనందాన్ని పంచుకున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎంకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని ఏపీ పారా మెడికల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి.సుబ్రహ్మణ్యం అన్నారు. ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌వీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. వారు తొలుత హోం మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. తాళ్లపూడి మాజీ ఎంపీపీ కొమ్మిరెడ్డి పరశురామారావు, నాయకులు లకంసాని సూర్యప్రకాశరావు, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ గౌరవాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, వరిగేటి సుధాకర్, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సలాది సందీప్, ఉప్పులూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్లో అడ్మిషన్లు ప్రారంభం

కొవ్వూరు: నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మూడు నుంచి పదో తరగతి వరకూ విద్యార్థుల చేరికకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని హాస్టల్ సంక్షేమాధికారి ముప్పిడి రాజు తెలిపారు. 'మన హాస్టల్ పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వివరాల కోసం 95041 01257, 77805 55909 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

దేవరపల్లి: కర్ణాటక రాష్ట్రం నుంచి కాకినాడకు అక్రమంగా లారీలో తరలిస్తున్న 28,690 కిలోల రేషన్ బియ్యాన్ని శనివారం దేవరపల్లిలోని డీ మార్ట్ జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు గోపాలపురంలోని పౌరసరఫరాల శాఖ గోదాముకు తరలించినట్టు సీఎస్ డీటీ సుజాత తెలిపారు. లారీ డ్రైవర్, క్లీనర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు దేవరపల్లి ఎస్‌ఐ కె.శ్రీహరిరావు చెప్పారు.

కుమారదేవం ఎత్తిపోతల నుంచి నీరు విడుదల



కుమారదేవం ఎత్తిపోతల పథకం వద్ద సాగు నీటి విడుదల పూజలు చేస్తున్న గోలి శ్రీనివాస్

కొవ్వూరు: మండలంలోని కుమారదేవం ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు శనివారం సాగునీటిని విడుదల చేశారు. ఈ పథకం రైతు సంఘం అధ్యక్షుడు గోలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరి మాతకు తొలుత విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి పంపుల ద్వారా నీటిని కాలువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా డెలివలీ పంపుల వద్ద గోదావరి మాతకు పసుపు, కుంకుమ, పూలు, నూతన వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని సమర్థవంతంగా నడిపించేందుకు రైతులు తమ సహకారం అందించాలని అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. రైతులు నీటి తీరువాను సకాలంలో చెల్లించి పథకం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రైతు సంఘం డైరెక్టర్లు చదలవాడ మహాలక్ష్మి, మారిశెట్టి మంగరాజు, కోడూరి బులివెంకట్రావు, ఆయకట్టు రైతులు నీరుకొండ బ్రహ్మానందరావు, గంధం శ్రీనివాస్, కాకర్ల బుల్లియ్య, నీరుకొండ శివబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ డెల్టా కాలువకు 4,000 క్యూసెక్కులు

నిడదవోలు: రైతుల సాగు నీటి అవసరాల కోసం పశ్చిమ డెల్టా పరిధిలోని కాలువలకు జలవనరుల శాఖ అధికారులు నీటి విడుదలను పెంచారు. విజ్జేశ్వరం హెడ్ స్లూయిస్ నుంచి పశ్చిమ డెల్టాకు శనివారం 4,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పశ్చిమ డెల్టా పరిధిలోని ఏలూరు కాలువకు 1232, తణుకు కాలువకు 976, నరసాపురం కాలువకు 1142, అత్తిలి కాలువకు 373 క్యూసెక్కుల చొప్పున నీటిని పెంచి విడుదల చేస్తున్నారు.

తాళ్లపూడి ఎంఈవోగా సత్యనారాయణ

తాళ్లపూడి: తాళ్లపూడి మండల విద్యాశాఖాధికారిగా వై.సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన రామచంద్రపురం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. కాగా సత్యనారాయణ ఎంఈఓగానే గాకుండా వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా కూడా విధులు నిర్వహిస్తారు. సత్యనారాయణకు మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.దుర్గారావు, నాని, శంకర్, ఎం. శ్రీనివాస్, విజయబాబు, సుభాషిణి, సంధ్య తదితరులు శాలువా కప్పి సత్కరించారు. ఇప్పటి వరకూ ఎంఈవోగా పనిచేసిన కె.వివేకానంద రామచంద్రపురం బదిలీపై వెళ్లారు.



సత్యనారాయణను అభినందిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు

162 మందికి వైద్య సేవలు

నిడదవోలు: పట్టణంలోని శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఫ్రెండ్స్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిటాల శ్రీహర్ష జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని నిడదవోలు సీఐ కె. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శిబిరంలో రాజమహేంద్రవరం డెల్టా హాస్పిటల్ సౌజన్యంతో 162 మందికి బీపీ, షుగర్‌తో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు.

వివాహిత ఆత్మహత్య

దేవరపల్లి: భర్త వేధింపులు తాళలేక ఉరేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రాత్రి దేవరపల్లి మండలం దుద్దుకూరులో చోటుచేసుకుంది. దేవరపల్లి సీఐ కథనం ప్రకారం చాగల్లు మండలం ఊనగట్ల గ్రామానికి చెందిన ప్రమీలకు దుద్దుకూరుకు చెందిన ఏనుగుపల్లి సాయికుమార్‌తో 2020లో వివాహం జరిగింది. వారికి ఏడాది వయసున్న కుమారుడున్నాడు. సాయికుమార్ తరచూ భార్యను వేధిస్తూ అనుమానంతో హింసిస్తుండడంతో వారిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో ప్రమీల శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై మృతురాలు ప్రమీల అక్క దేవి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి ట్రైనీ ఎస్పీ పంకజ్ కుమార్, కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ, దేవరపల్లి సీఐ ఎ.శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం

కొవ్వూరు: మద్దూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మురిమి శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. పార్టీ తరఫున శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాలుగా అండదండగా ఉంటామని ప్రకటించారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎలక్ట్రీషియన్‌గా, డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మద్దూరు సొసైటీ అధ్యక్షుడు తోట నారాయణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు సంగీతం చిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మురిమి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

స్కూళ్లకు 90 శాతం జీవీకే కిట్ల సరఫరా

గోపాలపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే 90 శాతం జగనన్న విద్యాదీవెన కిట్లు సరఫరా చేసినట్టు తహసీల్దార్ బి.రవీంద్రనాథ్ తెలిపారు. జగన్నాథపురం జెడ్పీ, ఎంపీయూపీ పాఠశాలలను శనివారం ఆయన సందర్శించి జీవీకే కిట్లను పరిశీలించారు. పాఠశాలలకు చేరిన కిట్లను విద్యార్థుల వారీగా విభజించాలని సూచించారు. రాగిజావ, బెల్లం వంటి మధ్యాహ్న భోజనం తయారీ రేషన్‌ను తహసీల్దార్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలించాలని హెచ్‌ఎంలకు సూచించారు. కె. సుబ్రహ్మణ్యం, సీఆర్పీలు కె.నాగరాజు, కె. శ్యామ్ పాల్గొన్నారు.

ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా, ఏలూరు, బజార్ బ్రాంచ్ తాడేపల్లిగూడెం, తణుకు రోడ్ – 534102 తాడేపల్లిగూడెం,

బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం గ్రామములో గల డి.సి.సి. బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు బ్యాంకులోను లోను తీసుకుని తిరిగి చెల్లించకపోవడం వలన సదరు బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో డిప్యూటీ రిజిస్ట్రార్/ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారం ది.14.06.2023వ తేది బుధవారం, ది.15.06.2023వ తేది గురువారం ది.16.06.2023వ తేది శుక్రవారం, ది.17.06.2023వ తేది శనివారం మరియు ది. 20.06.2023వ తేది మంగళవారం రోజున జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు మేనేజర్ డీసీసీ బ్యాంకు/సేల్ ఆఫీసర్ వారిచే డిసిసి బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు భవనము నందు ఈ దిగువ తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఐ.పి.నెం.	బకాయి బాకీదారుని పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం చ.గజములు	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం	వేలంవేయు తేది సమయము, స్థలం
1.	208/21-22	లోయ గంగా భవాని భర్త:హనుమంతరావు	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.25 in R.S.No.64/2A	146.35 Sq.Yds	కలవు	రూ.4,88,102/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
2.	105/22-23	పితమళ్ళ సూర్యకుమారి భర్త: సుబ్బారావు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No. 850/3B	145 Sq.Yds	కలవు	రూ.8,15,087/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
3.	57/22-23 58/22-23 360/19-20	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	R.S.No.64/2A Plot No.1 &2	251.75 Sq.Yds	కలవు	రూ.11,72,395/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
4.	64/22-23	దెందులూరి శ్రీదేవి తండ్రి: శ్రీనివాస్	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.15A in R.S.No.64/2A	126.55 Sq.Yds	కలవు	రూ.3,86,553/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
5.	14/22-23 13/22-23 12/22-23 11/22-23 10/22-23	దెందులూరి లక్ష్మి భర్త: శ్రీనివాస్ మరియు దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	R.S.No.64/2A Plot No.6 Plot No.28 Plot No.11 Plot No.3 Plot No.10	135.00 145.75 121.00 135.00 135.00 671.75Sq.Yds	కలవు	రూ.19,81,214/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023, మ.12.30ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
6.	3/22-23 151/22-23 2/22-23	దొంగల శ్రీలక్ష్మి భర్త: వి.వి.బ్రహ్మ సిద్ధేశ్వరరావు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	R.C.C. Building in R.S.No. 850/5B	242.00 Sq.Yds	కలవు	రూ.9,99,898/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
7.	55/22-23 56/22-23	మాదాబత్తుల రోహిణి భర్త: ప్రసాద్ బాబు మాదాబత్తుల ప్రసాద్ బాబు తండ్రి: సత్యనారాయణ	కస్బా పెంటపాడు పెంటపాడు మండలం	Tailed House in R.S.No.52 with D.No. 2-174	581.8 Sq.Yds	కలవు	రూ.8,64,896/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
8.	161/22-23 162/22-23 160/22-23	అడారి నాగులు తండ్రి: అప్పలనాయుడు	ప్రత్తిపాడు గ్రామం పెంటపాడు మండలం	Residential Site in R.S.No 261/3&261/2	387.20 Sq.Yds	కలవు	రూ.10,28,002/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
9.	155/22-23 154/22-23	వంటిపాటి వెంకటేశ్వర రావు తండ్రి : రామారావు	ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం మండలం	ACC Roofed House in R.S.No.267	150 Sq.Yds	కలవు	రూ.8,94,016/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
10.	148/22-23 149/22-23	జగన్నాథ బాలక్ష్మి భర్త : సూర్యారావు	యర్రమిల్లి పాడు గ్రామం, ఉంగుటూరు మండలం	RCC Roofed Building in R.S.No.148/7B	242 Sq.Yds	కలవు	రూ.8,80,087/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
11.	150/22-23	యలగంటి కృష్ణ తండ్రి: వెంకటేశ్వరరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.585/2C	145.50 Sq.Yds	కలవు	రూ.1,93,799/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
12.	167/22-23	కూనపాముల రవిబాబు తండ్రి: వెంకయ్య	గుళ్ళపాడు గ్రామం ఉంగుటూరు మండలం	RCC Building in R.S.No.42/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,94,327/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
13.	168/22-23	ఆది దుర్గాదేవి భర్త: లక్ష్మీనారాయణ	ఆవపాడు గ్రామం నల్లజర్ల మండలం	223/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,00,781/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
14.	146/22-23	లాయి బాపిరాజు తండ్రి: దానయ్య	యర్రమిల్లిపాడు గ్రామం ఉంగుటూరు మండలం	151/1C	157.50 Sq.Yds	కలవు	రూ.3,48,282/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
15.	200/21-22	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	14 వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	RCC Building in D.No.4-147-3	27.25 Sq.Yds	కలవు	రూ.2,10,771/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
16.	18/22-23	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కడియద్ద గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Residential Plot in R.S.No.285/3	178 Sq.Yds	కలవు	రూ.4,32,888/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
17.	199/21-22	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కడియద్ద గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Open Plot No.26 in R.S.No.226	114 Sq.Yds	కలవు	రూ.3,98,392/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
18.	204/21-22	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	10వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	Thatched & House in D.No.5-2-36	68 Sq.Yds	కలవు	రూ.4,73,228/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
19.	65/21-22	బొర్రా సత్యవతి భర్త: రాంబాబు	8వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	Open site D.No.4-68-34/3 with Assessment No.7795	90 Sq.Yds	కలవు	రూ.4,10,984/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
20.	78/21-22	భూసారపు రుద్రేశ్వరరావు తండ్రి: సుబ్బారావు	10వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	Thatched & House in D.No.5-2-36	68 Sq.Yds	కలవు	రూ.4,01,745/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
21.	85/21-22	తాడిగడప గంగరాజు తండ్రి: వెంకటరావు	చిన్నతాడేపల్లి గ్రామం ఉంగుటూరు మండలం	RCC Residential Building in D.No. 8-102	242 Sq.Yds	కలవు	రూ.1,98,008/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
22.	187/21-22	తొంటా ధనలక్ష్మి భర్త: శ్రీనివాస్	అయ్యప్పపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No. 323-3B	145 Sq.Yds	కలవు	రూ.4,48,087/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
23.	78/21-22 88/21-22	పేరిచ లక్ష్మీ పార్వతి భర్త: ప్రభాకరరావు	వేల్పూరు గ్రామం తణుకు మండలం	Madras Terrace Roof 1st & 2nd Floor Building in R.S.No.95/1 with D.No.2-4-8	186 Sq.Yds	కలవు	రూ.6,78,554/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.15.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
24.	53/21-22 47/21-22	మాదాసు నరసింహమూర్తి తండ్రి: సీతారాములు	తాడేపల్లిగూడెం గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Open Residential Plot in R.S.No.362/3	150 Sq.Yds	కలవు	రూ.8,64,485/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
25.	197/21-22	దెందులూరి లక్ష్మి భర్త: శ్రీనివాస్	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.16A in R.S.No.64/2A	143.34 Sq.Yds	కలవు	రూ.4,62,298/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.15.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
26.	48/21-22 49/21-22	గాజుల రవికుమార్ తండ్రి : అప్పారావు	సంగాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	Open Residential Land in R.S.No.46/2	201 Sq.Yds	కలవు	రూ.7,89,872/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
27.	285/19-20	మాసెల్లి ఏసుబాబు తండ్రి : రామారావు	ఐ.పంగిడి గ్రామం కొవ్వూరు మండలం	RCC Building in R.S.No.40/2	100 Sq.Yds	కలవు	రూ.2,75,538/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
28.	60/22-23	సకినాల కిరణ్ కుమార్ తండ్రి: వెంకట రామయ్య	చిన్నాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	Open Plot in R.S.No.197/3	242 Sq.Yds	కలవు	రూ.1,04,862/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
29.	61/22-23 62/22-23	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.30 in R.S.No.64/2A	199 Sq.Yds	కలవు	రూ.8,08,086/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
30.	238/19-20 219/19-20	మారిశెట్టి వెంకటలక్ష్మి భర్త: రాంబాబు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.24 in R.S.No.31/3	205.33 Sq.Yds	కలవు	రూ.9,48,882/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
31.	286/19-20	దెందులూరి లక్ష్మి భర్త: శ్రీనివాస్	ప్రకాశరావుపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Open Plot in R.S.No.61/1	140 Sq.Yds	కలవు	రూ.4,97,341/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
32.	47/22-23 48/22-23	బోడా సునీత భర్త: సాయికృష్ణ	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.850/5B with D.No.6-9	193.60 Sq.Yds	కలవు	రూ.8,57,347/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
33.	51/22-23 290/19-20	ఉడే కోటేశ్వరి భర్త: శ్రీహరి	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	Tailed House in R.S.No.850/5B with D.No.6-9	193.60 Sq.Yds	కలవు	రూ.8,89,523/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
34.	49/22-23 01/22-23	కోట కొండలరావు తండ్రి: గాంధీ	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.547/2, with D.No.15/A	150 6/9 Sq.Yds	కలవు	రూ.6,48,729/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
35.	66/22-23 67/22-23 68/22-23 69/22-23	కోడి వరలక్ష్మి భర్త: శ్రీనివాస్	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.54 in R.S.No 31/3	222.73 Sq.Yds	కలవు	రూ.17,89,966/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
36.	75/22-23 76/22-23	మండాల విజయలక్ష్మి భర్త : అప్పారావు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	Tailed House in R.S.No.850/5B in D.No.5-100	145.20 Sq.Yds	కలవు	రూ.7,07,336/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
37.	8/22-23 15/22-23	బొర్రా జయలక్ష్మి భర్త : సతీష్	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.850/5B with D.No.4-162	193.60 Sq.Yds	కలవు	రూ.8,24,518/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
38.	26/22-23 27/22-23	అరేపల్లి సుబ్బారావు తండ్రి : వీరాస్వామి	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	850/5B	290.40 Sq.Yds	కలవు	రూ.8,38,732/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.16.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
39.	24/22-23 25/22-23	తానేం తులసి భర్త: ఏసుబాబు	గంటావారిగూడెం గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.850/1 with D.No.1-157	193.60 Sq.Yds	కలవు	రూ.8,83,383/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
40.	45/22-23 46/22-23	ఎలిపిం సూర్యచంద్రరావు తండ్రి: ప్రకాశం	సంగాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	RCC Building in R.S.No.53/1, with D.No.2-42	242 Sq.Yds	కలవు	రూ.7,95,510/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
41.	50/22-23	ముక్క సత్యనారాయణ తండ్రి: భీమన్న	21వ వార్డు తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ.బ్యాంక్ మార్గ్, కన్యకా పరమేశ్వరి జీపీ గుడి వద్ద తాడేపల్లిగూడెం -534102	Cellar Shop in R.S.No.220/2 with D.No.12/5/7/4	45 Sq.Yds	కలవు	రూ.7,92,819/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023, ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
42.	18/22-23 19/22-23 17/22-23	పల్లంట్ల గోపి తండ్రి: వెంకన్న	సంగాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	RCC Building in R.S.No.53/1, with D.No.1-43A	242 Sq.Yds	కలవు	రూ.11,28,944/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
43.	81/21-22 82/21-22 85/21-22 80/21-22	తమద శకుంతల దేవి భర్త : దుర్గా బాలాజీ	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Residential Plot No. 41,42,43, in R.S.No.144	437 Sq.Yds	కలవు	రూ.20,36,489/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
44.	77/21-22	యలగాని దుర్గ భర్త: సత్యనారాయణ	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No.51/3	387 Sq.Yds	కలవు	రూ.7,21,889/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
45.	234/19-20 217/19-20 228/19-20 237/19-20 235/19-20 218/19-20 236/19-20	కీర్తి మరిడేశ్వరరావు తండ్రి : లక్ష్మణరావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No. 25&26 in R.S.No.31/3	227.33 Sq.Yds	కలవు	రూ.27,73,789/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
46.	230/19-20 216/19-20 239/19-20	గొట్టుముక్కల సూరప రాజు, తండ్రి: మార్కండేయరాజు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.60 in R.S.No.31/3	220 Sq.Yds	కలవు	రూ.14,84,438/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
47.	291/19-20	కొండేటి నాగమణి భర్త: రాజేష్	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	850/5B	242 Sq.Yds	కలవు	రూ.8,48,970/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
48.	311/19-20 312/19-20	రాతిని సురేష్ తండ్రి : బాలకృష్ణ	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	850/5B	290.40 Sq.Yds	కలవు	రూ.7,90,025/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
49.	221/19-20 230/19-20 233/19-20	కలింగపట్నం పి.డి.ప్రసన్న కుమార్, తండ్రి : శ్రీనివాస్	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.52 in R.S.No.31/3	258.69 Sq.Yds	కలవు	రూ.12,87,945/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
50.	231/19-20 229/19-20	సప్పడు కళ్యాణ్ తండ్రి : వెంకటరావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.30 in R.S.No.31/3	183.33 Sq.Yds	కలవు	రూ.8,81,884/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
51.	307/19-20 381/19-20 382/19-20 383/19-20 385/19-20 386/19-20 387/19-20 384/19-20	వీరా దానమ్మ భర్త : చంద్రరావు	[illegible] గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Tailed House in R.S.No. 350/1	183 Sq.Yds	కలవు	రూ.33,33,882/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
52.	222/19-20 223/19-20 224/19-20 225/19-20 226/19-20	గంధం దనదుర్గ భర్త : రాము	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.16 in R.S.No.31/3	280 Sq.Yds	కలవు	రూ.27,73,403/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.20.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
53.	352/19-20 324/19-20 354/19-20 351/19-20 353/19-20 325/19-20	మండాల సత్యనారాయణ తండ్రి.వెంకటేశ్వరరావు	కస్బా పెంటపాడు గ్రామం పెంటపాడు మండలం	53-5	343 Sq.Yds	కలవు	రూ.27,47,889/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.20.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
54.	38/22-23	తారోలు దనదుర్గ భర్త. వెంకటేశ్వరరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.447/2, with D.No.2/14-3	74 Sq.Yds	కలవు	రూ.3,92,081/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
55.	42/22-23 41/22-23 43/22-23	కోట లక్ష్మి భర్త : కొండలరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	R.S.No.736 R.S.No.737/1	Ac.0.60 Ac.0.67 Ac.1.17cts	కలవు	రూ.10,41,598/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
56.	54/22-23 53/22-23	ఆకుల వీర భద్రరావు తండ్రి: సత్యనారాయణ	అప్పారావు పేట గ్రామం తాడేపల్లిగూడెం మండలం	R.C.C. Building in R.S.No. 242/6A in D.No.1-117	121 Sq.Yds	కలవు	రూ.4,28,490/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
57.	443/22-23 442/22-23	మదాసు ధనలక్ష్మి భర్త: నరసింహమూర్తి	కొండ్రుప్రోలు గ్రామం తాడేపల్లిగూడెం మండలం	A.C.C. Roofed Shed in R.S.No.362/3	150 Sq.Yds	కలవు	రూ.5,97,864/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
58.	389/19-20	తొంటా వీరలక్ష్మి భర్త : నాగేశ్వరరావు	అయ్యప్పపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Tailed House in R.S.No.387, with D.No.13-103	184 Sq.Yds	కలవు	రూ.4,88,739/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
59	509/22-23	చింతాడ సుందరరావు తండ్రి : శ్రీనివాసరావు	పెంటపాడు గ్రామం పెంటపాడు మండలం	R.C.C. Building in R.S.No. 47/12,with Door No.12-25/2&12-52/3	676.80 Sq.Yds	కలవు	రూ.3,10,682/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
60.	343/19-20 344/19-20 345/19-20	కాంట్రేగుల శ్రీ కుమార స్వామి తండ్రి: మల్లికార్జున రావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.21 in R.S.No.15/4B,15/4C	120 Sq.Yds	కలవు	రూ.11,16,141-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
61.	303/19-20 304/19-20	జడలి సుభద్ర భర్త : సత్యనారాయణ	ప్రకాశరావు పాలెం గ్రామం నల్లజర్ల మండలం	R.S.No.240/3	242 Sq.Yds	కలవు	రూ.8,75,912/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు

ముఖ్య షరతులు: 1) వేలములో పాల్గొనదలచినవారు వేలమువేయు అధికారి వద్ద రూ.10,000/- లు దరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. 2) వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారుకు వేలము ఖరారు చేయబడును.సదరు సొమ్ములో 15% పాట పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. 3) మిగిలిన సొమ్ము వేలము జరిగిన తేది నుండి 15 రోజులలో పూర్తి గా చెల్లించవలెను. 4) సి.డి.ఆర్. / ఓ.యస్.డి. డి.సి.సి. బ్యాంకు, ఏలూరు వారి నుండి క్రయ దస్తావేజులు సొంత ఖర్చులపై రిజిష్టరు చేయించుకొనవలెను. 5) వేలము పాట ఏకారణము చూపకనే రద్దు పరుచుటకు గాని, వాయిదా వేయుటకు గాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు ఉన్నవి. 6) వేలమునకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గాని మేనేజర్ తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్, డి.సి.సి. బ్యాంకు వారి ద్వారా గాని తెలుసుకొనవచ్చును. 7) పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలం వేయు ఆస్తులు బ్యాంకుకు దఖలు చేయబడును. 8) బాకీ దారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై సంఘమునకు కానీ మరేయితర బకాయిలున్ననూ కానీ సదరు బకాయి పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

సం/- నరెడ్డి శ్రీనివాస్

సేల్ ఆఫీసర్./బ్రాంచ్ మేనేజర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి.ఏలూరు

తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్, సెల్: 9704678827

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు, పాతవూరు కాపురస్తులు, [illegible] వెంకట కృష్ణ రంగా రావు గారి భార్య [illegible] అమ్మాజీ, [illegible] సదరు అమ్మాజీ గారికి తన భర్త అయిన వెంకట కృష్ణ రంగా రావు గారు తేది.15.09.2019 వ తేదిన [illegible] ... [illegible]

[illegible] వెంకట సత్య సాయి

అడ్వకేట్, తణుకు

తణుకు

తేది.09.06.2023

Enrolment No.112/89

Cell : 7780154649

ఇండస్ట్రీలకు, ఆఫీసులకు, గొడౌనుకు అనువైన ఒక ఎకరం స్థలం అమ్మకం లేదా లీజుకు ఇవ్వబడును.

తాడేపల్లిగూడెం - నిడదవోలు వెళ్ళుదారిలో ఆరుళ్ళలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని చుట్టూ కాంపౌండ్ వాల్, ఇండస్ట్రియల్ కరెంటు, నీటి సదుపాయం కలిగిన ఒక ఎకరం స్థలం అందులోని 3000 sft with Mezzanine floor కలిగిన గొడౌన్ అమ్మకం లేదా లీజుకు ఇవ్వబడును.

సంప్ర: 98850 30509, 96663 77755